# APPSC GROUP – IV

## PAPER – I

## GENERAL STUDIES

## PREVIOUS PAPER – 1998

**1.** ఒక యానకంలో ధ్వని తరంగం 330 మీ./సె. వేగంతో వెళ్తుంది. ఆ ధ్వని పౌనఃపున్యం 330Hz అయితే యానకంలో ఆ ధ్వని తరంగదైర్ఘ్యం ఎంత?

1) 1000 సెం.మీ. 2) 100 సెం.మీ. 3) 10 సెం.మీ. 4) 1 సెం.మీ.

**2.** C.G.S పద్ధతిలో ఒక అయస్కాంతం ధ్రువ తీవ్రత 'm', పొడవు 'L' అయితే దాని అయస్కాంత భ్రామకం

1) mL 2) m/ L 3) 2mL 4) m/2L

**3.** ఒక బల్బులో 150 కూలూంబుల విద్యుదావేశం 5 నిమిషాల్లో ప్రవహిస్తే ఆ బల్బు ద్వారా ప్రవహించే విద్యుత్ప్రవాహం విలువ (ఆంపియర్లలో)?

1) 0.5 2) 3.0 3) 4.5 4) 6.0

**4.** శూన్యం (వాక్యూమ్)లో రెండు ఏకరీతి సమాన విద్యుదావేశాల మధ్యదూరం 'd' అయితే అవి పరస్పరం 'F' బలంతో వికర్షించుకున్నాయి. అదే విద్యుదావేశాలను అంతే దూరంలో సాపేక్ష ప్రవేశశీలత '5' ఉన్న యానకంలో ఉంచితే వాటి మధ్య ఉండే పరస్పర వికర్షణ బలం?

1) F 2) 5F 3) F/5 4) 2F/5

**5.** ఉపేక్షించదగిన అంతర్నిరోధం కలిగి, విద్యుచ్ఛాలక బలం 1.5V గా ఉన్న ఒక ఘటాన్ని(సెల్) 1500 ఓమ్ నిరోధకంతో శ్రేణిలో కలిపితే వలయంలో ప్రవహించే విద్యుత్ ప్రవాహం విలువ

1) 1 A 2) 1 mA 3) 10 mA 4) 100 mA

**6.** 100W సామర్థ్యం ఉన్న ఒక బల్బు 10 గంటలు వెలిగితే ఆ బల్బు గ్రహించిన శక్తి 1kwh =

1) 10 యూనిట్లు 2) 1 యూనిట్ 3) 0.1 యూనిట్ 4) 2 యూనిట్లు

**7.** $\alpha$ – కణం, ప్రోటాన్ ద్రవ్యరాశుల మధ్య నిష్పత్తి

1) 2 2) $\frac{1}{2}$ 3) $\frac{1}{4}$ 4) 4

**8.** కేంద్రంలో ఒకే సంఖ్య ఉన్న ప్రోటాన్‌లు, వేర్వేరు న్యూట్రాన్‌లు ఉన్న మూలకాలను ఏమంటారు?

1) ఐసోటోన్‌లు 2) ఐసోబార్‌లు 3) ఐసోటోప్‌లు 4) ఐసోమెర్‌లు

**9.** ప్రేరేపిత ఎలక్ట్రోమోటివ్ ఫోర్స్ దిశను దేని ద్వారా కనుక్కుంటారు?

1) జౌల్స్ నియమం 2) ఆంపియర్స్ నియమం

3) లెంజ్ సూత్రం 4) ఓమ్స్ నియమం

**10.** సూర్యుడి నుంచి శక్తి వికిరణానికి కారణం

1) కేంద్రక విచ్ఛిత్తి 2) థెర్మయానిక్ ఉత్సర్గం 3) కేంద్రక సమ్మేళనం 4) నాశం

**11.** జర్మేనియంకు ఏ అపరిశుద్ధ పదార్థాన్ని కలిపితే n – కేంద్రకం ఉండే సెమికండక్టర్‌ను తయారు చేయవచ్చు?

1) ఇండియం 2) గాలియం 3) లిథియం 4) ఫాస్ఫరస్

**12.** కిందివాటిలో దూరదర్శన్ కెమెరా ఏది?

1) ఐకనోస్కోప్ 2) కెనిమోస్కోప్ 3) పెరిస్కోప్ 4) ఆసిలోస్కోప్

**13.** ఆర్బిటాల్ క్వాంటం సంఖ్య (l) విలువ 0, 1లుగా ఉన్న మూలకాలు ఆవర్తన పట్టికలో ఏ పీరియడ్‌లో ఉంటాయి?

1) మొదటి పీరియడ్ 2) రెండో పీరియడ్

3) మూడో పీరియడ్ 4) నాలుగో పీరియడ్

**14.** ఒక మూలకం పరమాణు సంఖ్య 6, పరమాణు ద్రవ్యరాశి 13 అయితే దానిలోని ఎలక్ట్రాన్‌ల సంఖ్య

1) 6 2) 7 3) 13 4) 19

**15.** కిందివాటిలో ఏది ద్విబంధాన్ని కలిగి ఉంటుంది?

1) $H_2$ 2) $O_2$ 3) $N_2$ 4) $F_2$

**16.** కిందివాటిలో అతి బలహీనమైన బంధం

1) సంయోజనీయ బంధం 2) అయానిక బంధం

3) సమన్వయ సంయోజనీయ బంధం 4) హైడ్రోజన్ బంధం

**17.** ఎరుపు, తెలుపు భాస్వరాలు

1) సమదైశిక రూపాలు 2) అసమదైశిక రూపాలు

3) రూపాంతర రూపాలు 4) సమ అణు రూపాలు

**18.** ఒక ఉష్ణోగ్రత వద్ద ఉండాల్సిన దానికంటే తక్కువ ద్రావితం కలిగి ఉన్న ద్రావణాన్ని ఏమంటారు?

1) సంతృప్త ద్రావణం 2) అతి సంతృప్త ద్రావణం

3) అసంతృప్త ద్రావణం 4) ఏదీకాదు

**19.** కిందివాటిలో బలహీనమైన క్షారం

1) NaOH 2) KOH 3) $Al(OH)_3$ 4) ఏదీకాదు

**20.** కింది మిశ్రద్రవ్య జతల్లో సజాతీయ శ్రేణికి చెందినది

1) $CH_4$, $C_2H_2$ 2) $C_3H_8$, $C_4H_{10}$ 3) $C_2H_4$, $C_2H_6$ 4) $CH_4$, $C_2H_4$

**21.** కిందివాటిలో సుక్రోజ్ దేనితో నిర్మితమవుతుంది?

1) గ్లూకోజ్, ఫ్రక్టోజ్ 2) గ్లూకోజ్, గలక్టోజ్

3) గ్లూకోజ్, గ్లూకోజ్ 4) గ్లూకోజ్, మాల్టోజ్

**22.** చాకలి సోడా రసాయన నామం

1) సోడియం నైట్రేట్ 2) సోడియం ఫాస్ఫేట్

3) సోడియం బైకార్బొనేట్ 4) సోడియం కార్బొనేట్

**23.** ప్రస్తుత భారతదేశ తలసరి ఆదాయం (డాలర్లలో) ఎంత?

1) 30 2) 340 3) 750 4) 1440

**24.** ఇటీవల తరచూ వార్తల్లో కనిపించిన 'స్మార్ట్ బాంబ్' ఏ వ్యాధికి చికిత్స?

1) తలసేమియా 2) ఆస్టియోపోరొసిస్ 3) క్యాన్సర్ 4) హెపటైటిస్

**25.** కిందివాటిలో రిజర్వ్ బ్యాంకు గవర్నర్ ఎవరు?

1) బిమల్‌జలాన్ 2) వేణుగోపాల్‌రెడ్డి 3) రమేష్ చంద్ర 4) చిదంబరం

**26.** ప్రపంచ పరావ్యరణ దినోత్సవం ఎప్పుడు?

1) జూన్ 5 2) జులై 11 3) సెప్టెంబరు 24 4) అక్టోబరు 2

**27.** సార్క్ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

1) ఢాకా 2) ఖాఠ్మాండు 3) న్యూదిల్లీ 4) ఇస్లామాబాద్

**28.** 1998, ఏప్రిల్ 1 నుంచి ఏ రాష్ట్రంలో మద్యపాన నిషేధాన్ని ఎత్తివేశారు?

1) హరియాణా 2) ఆంధ్రప్రదేశ్ 3) పంజాబ్ 4) ఉత్తర్ ప్రదేశ్

**29.** ఆస్కార్ అవార్డులు ఏ రంగంలో ఇస్తారు?

1) క్రీడలు 2) వినోదం 3) చలనచిత్రం 4) సంగీతం

**30.** 'వర్‌షిప్పింగ్ ఫాల్స్ గాడ్స్' రచయిత

1) అరుణ్‌శౌరి 2) మన్‌మోహన్‌సింగ్

3) ఎస్. గోపాల్ 4) పి.వి. నరసింహారావు

**31.** డాక్టర్.ఆర్. చిదంబరం కిందివాటిలో దేనికి అధ్యక్షుడు?

1) అణుశక్తి నిర్ణాయక బోర్డు 2) BARC

3) అణుశక్తి ఆయోగం 4) ISRO

**32.** 'పీత క్రాంతి' దేనికి సంబంధించింది

1) వరి ఉత్పత్తి 2) గోధుమ ఉత్పత్తి

3) నూనెగింజల ఉత్పత్తి 4) పసుపు ఉత్పత్తి

**33.** 'ఎన్‌రాన్ ఒప్పందం' దేనికి సంబంధించింది

1) విద్యుత్ కొనుగోలు 2) ఉగ్రవాదాన్ని అంతం చేయడం

3) రోడ్ల అభివృద్ధి 4) సాఫ్ట్‌వేర్ అభివృద్ధి

**34.** ఘోరీ ప్రక్షేపణాస్త్రాన్ని పరీక్షించిన దేశం

1) అమెరికా 2) పాకిస్థాన్ 3) చైనా 4) భారత్

**35.** మొక్కల్లో సూర్యరశ్మి సమయంలో నీరు, బొగ్గు పులుసు వాయువుల ఆక్సీకరణ, క్షయకరణల వల్ల ఏర్పడే పదార్థం

1) మాంసకృతులు 2) ఫాస్ఫోగ్లిసరిక్ ఆమ్లం

3) కొవ్వు పదార్థం 4) పిండి పదార్థాలు

**36.** వ్యవసాయదారులు మధ్య పొలంలో వరి పంట, జనుమును మార్చి మార్చి పండిస్తారు. దీనివల్ల నేల సారవంతమయ్యేందుకు ఏ పదార్థం చేరుతుంది?

1) కాల్షియం లవణాలు 2) నైట్రోజన్ పదార్థాలు

3) పొటాషియం లవణాలు 4) భాస్వరం పదార్థాలు

**37.** అనువంశిక అనుసంధాన ప్రయోగాల్లో కేంద్రకం అతి ముఖ్యమైన కణాంగమని ఏ ఆల్గా మొక్కలో నిరూపించబడింది?

1) అనాబినా 2) ఎసిటాబులేరియా 3) అనాసిస్టిన్ 4) ఆక్రోచీటియం

**38.** 'ఉత్పరివర్తనం' అనే పదాన్ని మొదట ఎవరు ఉపయోగించారు?

1) మెండల్ 2) ముల్లర్ 3) డీవ్రిస్ 4) రాబర్ట్‌బ్రౌన్

**39.** ఆపిల్‌లో లభించే ఆహార పదార్థం

1) థాలమస్ 2) కార్పెల్ 3) ఎండోకార్ప్ 4) మెసోకార్ప్

**40.** కిరణజన్య సంయోగక్రియలోని కాంతిచర్యను హాల్ ఎప్పుడు కనుక్కున్నాడు?

1) 1947 2) 1937 3) 1927 4) 1957

**41.** స్టార్చ్ – నీలిరంగుగా దేనితో మార్పు చెందుతుంది?

1) అయోడిన్ రిజెనెంట్ 2) కాపర్ రిజెనెంట్

3) రాగి రిజెనెంట్ 4) బ్రోమిన్ రిజెనెంట్

**42.** ఉమ్మెత్తలో ఏ రకమైన ఫలం ఉంటుంది?

1) సెరాస్టిసైడల్ 2) సెప్టిఫ్రాజల్ 3) ఫాల్లిసైల్ 4) లాక్యులాసైడల్

**43.** పత్రహరితంలోని 'గ్రానా'ను కలిపే యంత్రాంగాన్ని ఏమంటారు?

1) ఇంటుర్నెట్ 2) ఫ్రైబోస్ 3) ఇంటర్‌మెష్ 4) ఫైట్‌నెట్

**44.** జెమ్మాకప్స్ దేనిలో ఉంటాయి?

1) క్లామిడోమోనస్ 2) మార్కాంషియా 3) ఈస్ట్ కణాలు 4) ఆస్పిరెల్లస్

**45.** $F_2$ రకపు మొక్కల్లో ఉండే జీన్స్ కణాలు ఏ తరగతికి చెందినవి?

1) హైబ్రిడ్ 2) అధికత్వం 3) అధమత్వం 4) హోమోజైగస్

**46.** నిర్జీవ పదార్థాల నుంచి ఆహార పదార్థాలను ఉత్పన్నం చేసే జీవులు

1) ఆటోట్రాఫ్స్ 2) కెమోట్రాఫ్స్ 3) హెటెరోట్రాఫ్స్ 4) ఫొటోట్రాఫ్స్

**47.** తేలులో శ్వాసాంగాలు

1) బుక్ గిల్స్ 2) బుక్ లంగ్స్ 3) ట్రాకియా 4) ఊపిరితిత్తులు

**48.** కణాంతర్గత శ్వాసక్రియ జరిగే స్థలం

1) గాల్జీ ఉపకరణాలు 2) రైబోజోములు 3) మైటోకాండ్రియా 4) కేంద్రకం

**49.** ఇన్సులిన్ న్యూనత వల్ల కలిగే వ్యాధి

1) డయాబెటిస్ ఇన్సిపిడస్ 2) డయాబెటిస్ మిల్లీటస్

3) పెల్లాగ్రా 4) బెరిబెరి

**50.** మానవుల్లో సామాన్య గర్భావధి

1) 290 రోజులు 2) 280 రోజులు 3) 270 రోజులు 4) 260 రోజులు

**51.** రక్త ఘనీభవనాన్ని పెంపొందించే విటమిన్

1) A 2) $A_{12}$ 3) K 4) C

**52.** స్టియాప్సిన్ వల్ల విచ్ఛిన్నమయ్యే పదార్థం

1) పిండిపదార్థాలు 2) మాంసకృతులు

3) కొవ్వు పదార్థాలు 4) చక్కెర పదార్థాలు

**53.** కణంలో గ్లైకాలిసిస్ ఎక్కడ జరుగుతుంది?

1) కేంద్రకంలో 2) జీవ పదార్థంలో

3) మైటోకాండ్రియాలో 4) రైబోజోమ్‌లలో

**54.** క్రస్టేషియన్లలో శ్వాసక్రియ వేటి ద్వారా జరుగుతుంది?

1) పుస్తకాకార ఊపరితిత్తులు 2) గిల్స్

3) ట్రాబియం 4) త్వచం

**55.** కొవ్వులో కరిగే విటమిన్ ఏది?

1) C 2) B 3) D 4) K

**56.** గాలిని కలిగి ఉన్న గదులు ఏ జీవి శరీరంలో ఉంటాయి?

1) కప్ప 2) చేప 3) గబ్బిలం 4) పక్షి

**57.** అంతర్జాతీయ న్యాయస్థానం ఎక్కడ ఉంది?

1) ది హేగ్ 2) జెనీవా 3) రోమ్ 4) న్యూయార్క్

**58.** భారతదేశం లౌకిక దేశం. ఎందుకంటే

1) దేవాలయాలన్నీ ప్రభుత్వ అధీనంలో ఉంటాయి
2) ప్రభుత్వం దేవాలయాల ఆర్థిక బాధ్యతలు చూస్తుంది
3) ప్రభుత్వం మత విషయంలో జోక్యం చేసుకోదు
4) మతమార్పిడులకు అనుమతి లేదు

**59.** ప్రాథమిక బాధ్యతలను ఏ సవరణ ద్వారా రాజ్యాంగంలో చేర్చారు?

1) 24వ 2) 74వ 3) 42వ 4) 61వ

**60.** భారత ఉపరాష్ట్రపతిని ఎవరు ఎన్నుకుంటారు?

1) రాజ్యసభ సభ్యులు
2) పార్లమెంటు రెండు సభల సభ్యులు
3) పార్లమెంటు రెండు సభల్లో ఎన్నుకోబడిన సభ్యులు
4) పార్లమెంటు రెండు సభల్లో ఉన్న శాసనదళ సభ్యులు

**61.** బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ ఏ సిఫార్సు చేసింది?

1) బ్లాకు వ్యవస్థను సృష్టించడం
2) గ్రామ పంచాయతీలను సృష్టించడం
3) జిల్లా స్థాయిలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణ
4) జిల్లా కలెక్టర్లకు మరికొన్ని అధికారాలు

**62.** ఎవరి అనుమతి లేకుండా ఆర్థిక బిల్లును రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టడానికి వీలులేదు?

1) ముఖ్యమంత్రి 2) ఆర్థికమంత్రి 3) గవర్నర్ 4) రెవెన్యూ మంత్రి

**63.** భారత రాజ్యాంగ ప్రారూపణ సమితి అధ్యక్షుడు

1) రాజేంద్ర ప్రసాద్
2) జవహర్‌లాల్ నెహ్రూ
3) సి. రాజగోపాలాచారి
4) బి.ఆర్. అంబేడ్కర్

**64.** భారత రాష్ట్రపతి ఏ ఆర్టికల్ కింద ఆర్థిక ఆపత్తు విధించగలరు?

1) ఆర్టికల్ 352
2) ఆర్టికల్ 353
3) ఆర్టికల్ 360
4) ఆర్టికల్ 356

**65.** భారత ముఖ్య ఎన్నికల నిర్వహణ అధికారిని ఎవరు నియమిస్తారు?

1) ప్రధానమంత్రి 2) భారత రాష్ట్రపతి 3) ఉప రాష్ట్రపతి 4) రాజ్యసభ

**66.** భారతదేశంలోని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులను ఎవరు నియమిస్తారు?

1) ప్రధానమంత్రి
2) రాష్ట్రపతి
3) ప్రధాన న్యాయమూర్తి
4) ఉప రాష్ట్రపతి

**67.** ప్రపంచ బ్యాంకు ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

1) వాషింగ్టన్ 2) న్యూయార్క్ 3) పారిస్ 4) రోమ్

**68.** కిందివాటిలో భారతదేశ పొదుపు ఖాతాలో ఎక్కువ వాటా ఉన్న రంగం ఏది?

1) ప్రైవేటు – కార్పొరేటు రంగం 2) గృహరంగం

3) పబ్లిక్ రంగం 4) సహకార రంగం

**69.** జాతీయ ఆదాయ ఖాతాలను ఏ సంస్థ తయారుచేస్తుంది?

1) N.S.S.O. 2) రిజర్వు బ్యాంకు 3) C.S.O. 4) ప్రణాళికా సంఘం

**70.** ద్రవ్యోల్బణం దేనివల్ల ఏర్పడుతుంది?

1) ఉత్పత్తి ఎక్కువవడం వల్ల కరెన్సీ నోట్లను ఎక్కువగా ముద్రించడం

2) ఉత్పత్తి పెరగకుండానే కరెన్సీ నోట్లను ఎక్కువగా ముద్రించడం

3) ధరలు పడిపోవడం

4) నిరుద్యోగ పెరుగుదల

**71.** క్యాపిటల్ అవుట్‌పుట్ నిష్పత్తి అంటే

1) ఆర్థికరంగంలో మూలధనం పెరుగుదల

2) ఆర్థికరంగంలో ఉత్పత్తి పెరుగుదల

3) ఆర్థికరంగంలో మూలధనం తగ్గుదల

4) ఆర్థికరంగంలో ఉత్పత్తి, మూలధన విలువకు గల నిష్పత్తి

**72.** భారతదేశంలో ఏ రాష్ట్రం అత్యధిక తలసరి ఆదాయాన్ని కలిగి ఉంది?

1) మహారాష్ట్ర 2) హరియాణా 3) పంజాబ్ 4) కేరళ

**73.** భూదాన్ ఉద్యమాన్ని ఎవరు ప్రారంభించారు?

1) మహాత్మాగాంధీ 2) వినోబాభావే

3) జయప్రకాష్ నారాయణ్ 4) సర్దార్ పటేల్

**74.** ఒక దేశం కరెన్సీ విలువను తగ్గించడం వల్ల ఆ దేశంలోని వస్తువుల ధరలు

1) పడిపోతాయి 2) పెరుగుతాయి

3) ఏ మార్పు ఉండదు 4) ఏదీకాదు

**75.** ప్రపంచ వాణిజ్య సంస్థ WTO ఎప్పుడు ఆవిర్భవించింది?

1) 1993, జనవరి 1 2) 1995, జనవరి 1

3) 1995, ఆగస్టు 15 4) 1994, ఏప్రిల్ 15

**76.** ప్రపంచ భూభాగంలో భారతదేశం వంతు

1) 5.2 శాతం 2) 2.4 శాతం 3) 1.4 శాతం 4) 1 శాతం

**77.** కిందివాటిలో భారతదేశ జనాభా వృద్ధి చరిత్రలో ఒక ఏడాదిని గొప్ప సీమాంత సంవత్సరంగా ఎప్పుడు పరిగణించారు?

1) 1911 2) 1921 3) 1931 4) 1951

**78.** మహా ఆర్థిక మాంద్యం ఎప్పుడు ఏర్పడింది?

1) 1910 2) 1920 3) 1930 4) 1945

79. బెంగాల్ విభజన ఎప్పుడు జరిగింది?
1) 1974 2) 1929 3) 1909 4) 1905

80. పండిట్ నెహ్రూ తర్వాత భారతదేశ ప్రధానమంత్రి
1) లాల్ బహదూర్ శాస్త్రి 2) వల్లభాయ్ పటేల్
3) గోవింద వల్లభ్ పంత్ 4) గుల్జారీలాల్ నంద

81. ఏడో గుటనిరపేక్ష శిఖర సమ్మేళనం ఎక్కడ జరిగింది?
1) న్యూఢిల్లీ 2) కొలంబో 3) బాండుంగ్ 4) కైరో

82. బ్రిటన్ నుంచి దక్షిణాఫ్రికాకు ఎప్పుడు స్వాతంత్ర్యం లభించింది?
1) 1931 2) 1930 3) 1926 4) 1925

83. మార్క్స్, ఎంగెల్స్ తర్వాత గొప్ప సాంఘిక ఉద్యమాల తత్వవేత్తగా ఎవరిని భావిస్తారు?
1) లెనిన్ 2) రూసో 3) స్టాలిన్ 4) నికోలస్

84. రష్యా విప్లవం ఎవరి హయాంలో జరిగింది?
1) నికోలస్ – I 2) నికోలస్ – II 3) స్టాంగ్ 4) మార్క్స్

85. 'మీన్‌కాంఫ్' రచయిత
1) ముస్సోలినీ 2) నెపోలియన్ 3) హిట్లర్ 4) లెనిన్

86. గారిబాల్డీ కిందివాటిలో దేనికి నాయకత్వం వహించాడు?
1) రెడ్‌షర్ట్స్ 2) యంగ్ ఇటలీ 3) బ్లాక్ షర్ట్స్ 4) బ్లూ షర్ట్స్

87. 1948 జూన్‌లో భారతదేశం స్వాతంత్ర్యం పొందుతుంది అని ప్రకటించిన బ్రిటన్ ప్రధానమంత్రి ఎవరు?
1) ఫ్రెడ్రిక్ లారెన్స్ 2) స్టాఫర్డ్ క్రిప్స్ 3) క్లెమెంట్ అట్లీ 4) మౌంట్ బాటన్

88. థాష్కెంట్ ఒప్పంద సమయంలో USSR ప్రధానమంత్రి ఎవరు?
1) గోర్బచెవ్ 2) క్రుచ్చేవ్ 3) కొసగిన్ 4) స్టాలిన్

89. 'మనిషి స్వతంత్రంగా జన్మించినప్పటికి ప్రతిచోట శృంఖలా బంధితుడై ఉంటున్నాడు' అని ఎవరన్నారు?
1) రూసో 2) మార్క్స్ 3) యెంగెల్స్ 4) లెనిన్

90. ఏటికొప్పాక వేటికి ప్రసిద్ధి?
1) లక్క బొమ్మలు 2) గంధపు చెక్క బొమ్మలు
3) తివాచీలు 4) చేతి పరిశ్రమలు

91. ఆంధ్రప్రదేశ్‌లోని ఏ జిల్లాలో వరి పంట విస్తారం అత్యధికంగా ఉంది?
1) తూర్పుగోదావరి 2) పశ్చిమగోదావరి 3) కృష్ణా 4) నెల్లూరు

92. బ్రాడ్ గేజ్ లైన్ వెడల్పు ఎంత?
1) 1.57 మీ. 2) 1.67 మీ. 3) 1.70 మీ 4) 1.75 మీ.

93. కిందివాటిలో బంగ్లాదేశ్‌కి పొరుగున లేని రాష్ట్రం
1) మణిపూర్ 2) మిజోరం 3) మేఘాలయ 4) త్రిపుర

94. నవ సేన రేవుపట్టణం ఎక్కడ ఉంది?
1) పశ్చిమ్ బంగా 2) ఒడిశా 3) గుజరాత్ 4) మహారాష్ట్ర

**95.** కిందివాటిలో 'ఉదయపు నక్షత్రం'గా ప్రసిద్ధి చెందిన గ్రహం?

1) శని 2) బృహస్పతి 3) బుధుడు 4) శుక్రుడు

**96.** భారతదేశంలో కాఫీ ఉత్పత్తికి ప్రముఖమైన రాష్ట్రం

1) ఆంధ్రప్రదేశ్ 2) కేరళ 3) కర్ణాటక 4) తమిళనాడు

**97.** కిందివాటిలో అత్యధిక జనసాంద్రత ఉన్న రాష్ట్రం

1) కేరళ 2) కర్ణాటక 3) ఒడిశా 4) ఆంధ్రప్రదేశ్

**98.** ఆంధ్రప్రదేశ్‌లో అటవీ వైశాల్యం ఎక్కువ శాతం కలిగి ఉన్న జిల్లా?

1) ఆదిలాబాద్ 2) మెదక్ 3) తూర్పు గోదావరి 4) విశాఖపట్నం

**99.** నరోరాలో ఉన్న నాలుగో అణుశక్తి కేంద్రం ఏ రాష్ట్రంలో ఉంది?

1) మధ్యప్రదేశ్ 2) ఉత్తర్ ప్రదేశ్ 3) రాజస్థాన్ 4) బిహార్

**100.** తెలుగుగంగ పథకం ద్వారా ఏ నదీ వ్యవస్థలు ఒక్కటవుతున్నాయి?

1) గోదావరి, కృష్ణ 2) కృష్ణ, తుంగభద్ర

3) కృష్ణ, పెన్నార్ 4) పెన్నార్, కావేరీ

## సమాధానాలు

**1–2; 2–3; 3–2; 4–3; 5–2; 6–2; 7–4; 8–1; 9–4; 10–3; 11–4; 12–1; 13–2; 14–1; 15–2; 16–2; 17–3; 18–3; 19–3; 20–2; 21–1; 22–4; 23–2; 24–3; 25–1; 26–1; 27–2; 28–1; 29–3; 30–1; 31–3; 32–3; 33–1; 34–2; 35–2; 36–2; 37–2; 38–3; 39–1; 40–2; 41–1; 42–3; 43–4; 44–3; 45–2; 46–3; 47–2; 48–3; 49–2; 50–2; 51–3; 52–3; 53–2; 54–4; 55–3, 4; 56–4; 57–1; 58–3; 59–3; 60–2; 61–2; 62–3; 63–4; 64–3; 65–2; 66–2; 67–1; 68–2; 69–3; 70–2; 71–4; 72–3; 73–2; 74–3; 75–2; 76–2; 77–2; 78–3; 79–4; 80–4; 81–1; 82–1; 83–1; 84–2; 85–3; 86–1; 87–3; 88–3; 89–1; 90–1; 91–2; 92–2; 93–1; 94–4; 95–4; 96–3; 97–1; 98–1; 99–2; 100–3.**

www.eenadupratibha.net